కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 13, వంకాయ 18, బెండకాయ 35, పచ్చిమిర్చి 38, బజ్జీమిర్చి 23, కాకరకాయ 32, బీరకాయ 35, క్యాబేజీ 10, బీన్స్ 65, క్యారెట్ 18, గోబిపువ్వు 18, దొండకాయ 18, చిక్కుడుకాయ 55, గోరు చిక్కుడు 35, బీట్‌రూట్ 18, క్యాప్సికం 40, ఆలుగడ్డ 25, కీర 15, దోసకాయ 18, సొరకాయ 12, పొట్లకాయ 18, కంద 85, ఉల్లిపొరక 28, ఉల్లిగడ్డ 17, మామిడికాయ 15-20, అరటికాయ 8-10, చామగడ్డ 30, ముల్లంగి 4-5, చిలగడ దుంప 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 60-70, మునగకాయలు 5-6, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 95, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 50, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు సోమవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

నేడు జీహెచ్ఎంసీలో ప్రజావాణి

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంతో పాటు కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని అధికారులు తెలిపారు. జీహెచ్ఎంసీకి సంబంధించిన రోడ్లు, ఫుట్‌పాత్ ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు, పారిశుధ్యం, దోమలు, వీధి దీపాలు ఇతరత్రా సమస్యలు ఉంటే జడ్సీ, డీసీలకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి

● కార్యకర్తలకు కార్పొరేటర్ రోజాదేవి పిలుపు



బీఆర్ఎస్ రజతోత్సవ సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ రోజాదేవి, మాజీ కార్పొరేటర్ రంగారావు

హైదర్‌నగర్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ 25ఏళ్ల పండుగను విజయవంతం చేయాలని వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ రోజాదేవి పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ నెల 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ సభకు సంబంధించిన పోస్టర్‌ను వివేకానందనగర్‌లోని పార్టీ కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ రంగారావుతో కలిసి ఆదివారం ఆమె ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. దేశంలోనే తెలంగాణను నంబర్ వన్ స్థానంలో నిలిపిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. వరంగల్ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, భద్రయ్య, గిరిబాబు, ఆంజనేయులు, బాబు, సతీశ్, రవీందర్, జైరాజు, యాకూబ్, వెంకన్న, యశ్వంత్, ప్రభాకర్, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్

హైదర్‌నగర్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ ప్రజలకు సూచించారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని సాయినగర్ వెస్ట్‌లో విన్ విజన్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరాన్ని కార్పొరేటర్ సందర్శించి మాట్లాడారు. నిర్లక్ష్యం చేయకుండా ప్రజలందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. వైద్య శిబిరం ఏర్పాటు చేసిన ఆస్పత్రి నిర్వాహకులను వెంకటేశ్ అభినందించారు. కార్యక్రమంలో ప్రభాకర్, శివరాజ్‌గౌడ్, రాజేశ్‌చంద్ర, భాస్కరరెడ్డి, పోశెట్టిగౌడ్, షౌకత్‌అలీమున్నా, శ్రీధర్, సంతోశ్, ఉమేశ్, హరిప్రసాద్, ప్రవీణ్, భగవాన్, రాము, కృష్ణ, రమణ తదితరులు పాల్గొన్నారు.

మియాపూర్‌లో 2కె, 5కె, 10కె రన్

మియాపూర్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): అవంతిక కన్‌స్ట్రక్షన్స్, ఇగ్నైట్ కళాశాల సంయుక్తంగా తెలంగాణ రన్నర్స్ ఆధ్వర్యంలో ఆదివారం మియాపూర్‌లో 2కె, 5కె, 10కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్ హాజరై జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. ఆరోగ్యకరమైన జీవితం కోసం ప్రతి ఒక్కరికీ శారీరక శ్రమ అవసరం అని, ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో చైతన్యం నింపుతాయన్నారు. ఈ రన్‌లో చిన్నారులు, యువత, వృద్ధులు పెద్దసంఖ్యలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం విజేతలుగా నిలిచిన వారికి మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో అవంతిక కన్‌స్ట్రక్షన్ అధినేత శ్రీనివాస్‌రెడ్డి, ఇగ్నైట్ కళాశాల చైర్మన్ రమేష్ పాల్గొన్నారు.

యథేచ్ఛగా నాలాల కబ్జా..!

- కేపీహెచ్‌బీలో ఓపెన్ నాలాలపై స్లాబులు
- పట్టించుకోని అధికారులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు



నాలాపై స్లాబ్ వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్న దృశ్యం

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఏర్పాటు చేసిన నాలాలను కూడా కొందరు కబ్జాదారులు వదలడం లేదు. ఇళ్లలో నుంచి వచ్చే నీటితో పాటు వర్షపు నీరు వెళ్లేందుకు కేపీహెచ్‌బీలో ఏర్పాటు చేసిన ఓపెన్ నాలాలను కబ్జా చేసి వాటిపై స్లాబ్ వేసి భవనాలు నిర్మిస్తున్నారు. కేపీహెచ్‌బీ ప్రాంతంలో గజం రూ.1.5లక్షలకు పైగా పలుకుతోంది. వ్యాపార, వాణిజ్య అవసరాల కోసం రూ.2లక్షల నుంచి రూ.2.25లక్షల వరకూ వెచ్చించి కొనుగోలు చేస్తున్నారు. ఇలాంటి సమయంలో ఇంచు భూమి ఫ్రీగా దొరికినా దోచుకునేందుకు కొందరు సిద్ధమయ్యారు. ఇంటి ముందున్న రోడ్లు, నాలాలను ఆక్రమిస్తూ నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ విషయం అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి నాలాలను కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.



చెత్తాచెదారం, వ్యర్థాలతో నిండిపోయిన నాలా

కబ్జాకు గురవుతున్న ఓపెన్ నాలాలు

బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-4లో సుబ్బయ్య హోటల్ ఎదురుగా ఏకంగా ఓపెన్ నాలాపై స్లాబ్ వేసి రాకపోకల కోసం ఏర్పాట్లు చేసుకుంటున్నారు. స్థానికులు చెబుతున్నా వినిపించుకోకుండా నాలాపై ఏకంగా స్లాబ్ నిర్మించి మరో ఆరు అడుగుల స్థలం కలిపేసుకునే ప్రయత్నం చేస్తున్నాడు. ఇది పూర్తయితే పూడిక తీత పనులు కష్టమేనని స్థానికులు అంటున్నారు. అయితే అతడితో పాటు మరికొంత మంది సైతం నాలాలను కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికే ఈ మార్గంలో నాలా చెత్తాచెదారంతో నిండిపోయింది. నాలాను ఎవరికిష్టమొచ్చినట్టు వారు ఆక్రమించుకుంటే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు తెలియకుండానే వారు నాలాను ఆక్రమిస్తున్నారా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. సెట్‌బ్యాక్ నిబంధనలు వారికి వర్తించవా? అంటూ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నాలాను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

నాలాలను ఆక్రమిస్తే ఉపేక్షించం

కేపీహెచ్‌బీ నాలుగో రోడ్డులో కమర్షియల్ భవనం నిర్మిస్తున్నారు. అక్కడ ఓపెన్ నాలాపై స్లాబ్ వేస్తున్నారని ఫిర్యాదు రావడంతో వెళ్లి పరిశీలించాం. నాలాపై స్లాబ్ వేస్తే కేసు నమోదు చేస్తామని సదరు నిర్మాణదారుడికి చెప్పాం. నిర్మాణ అనుమతుల విషయంలో టౌన్‌ప్లానింగ్‌కు లేఖ రాస్తున్నాం. వారు కూడా చర్యలు తీసుకుంటారు. నాలాపై స్లాబ్ వేస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదు. నాలాలను ఆక్రమించిన వారు ఎంతటివారైనా సరే చర్యలు తీసుకుంటాం.

- శ్రీనివాస్, ఏఈ, బాలాజీనగర్ డివిజన్, మూసాపేట్ సర్కిల్



రమ్యాగ్రౌండ్ వద్ద కేక్ కట్ చేస్తున్న నందమూరి సుహాసిని



వివేకానందనగర్‌లో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు, అభిమానులు

ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు యువతకు ఆదర్శమని, ఆయన్ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని పనిచేయాలని టీడీపీ నాయకురాలు నందమూరి సుహాసిని అన్నారు. తెలుగుదేశం పార్టీ కేపీహెచ్‌బీ డివిజన్ ఆధ్వర్యంలో రమ్యగ్రౌండ్ వద్ద చంద్రబాబు జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. తొలుత జేఎన్‌టీయూ చౌరస్తాలోని ఎన్టీఆర్ విగ్రహానికి సుహాసిని పూలమాల వేసి నివాళులర్పించారు. రమ్యగ్రౌండ్ వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. వరసిద్ధి వినాయక ఆలయం వద్ద మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. భవిష్యత్తును అంచనా వేసి భావితరాలకు బంగారు బాటలు వేస్తున్న ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. 2047 విజన్‌తో దేశంలో ఏపీని నంబర్ వన్ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఉప్పల పద్మాచౌదరి, షేక్ సత్తార్, శివసత్యనారాయణ, వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, చిరుమామిళ్ల ఉమ, జాస్తి రమాదేవి, కొల్లూరి శ్రీనివాస్, కాకర్ల గోపీకృష్ణ, శివచౌదరి పాల్గొన్నారు.

హైదర్‌నగర్‌లో..

వివేకానందనగర్ వాకర్స్ అసోసియేషన్, సప్తగిరి కలనీ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్స్ ఆధ్వర్యంలో ఆదివారం ఏపీ సీఎం చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి పాతూరి వెంకట్రావు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. హైదర్‌నగర్ హెచ్ఎంటీ శాతవాహననగర్‌లో చంద్రబాబు జన్మదిన వేడుకలను టీడీపీ నాయకులు నిర్వహించారు. కార్యక్రమంలో హేమాద్రినాయుడు తదితరులు పాల్గొన్నారు.



హైదర్‌నగర్ హెచ్ఎంటీ శాతవాహననగర్‌లో...

అంబేడ్కర్ ఆశయాల సాధనకు బీజేపీ కృషి

- ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి
- హైదర్‌నగర్‌లో అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు

హైదర్‌నగర్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): భారతరత్న బీఆర్ అంబేడ్కర్ ఆశ యాల సాధనకు కృషి చేసే ఏకైక పార్టీ బీజేపీ అని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. హైదర్‌నగర్ డివిజన్ ఆదిత్యనగర్ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ విశ్వేశ్వరరెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి ఎంపీ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అంబేడ్కర్ అని కొనియాడారు. అంబేడ్కర్‌ను కాంగ్రెస్ పార్టీ అవమానిస్తోందని, అంబేడ్కర్ దేశానికి అందించిన సేవలను నేటి తరానికి తెలియజేసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జయశ్రీ, అర్బన్ జిల్లా అధ్యక్షుడు వానిపల్లి శ్రీనివాస రెడ్డి,కార్యకర్తలు పాల్గొన్నారు.



అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, రవికుమార్‌యాదవ్

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న బండి రమేశ్

బాలానగర్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): యలమంచి ఉదయ్ కిరణ్ ట్రస్టు వ్యవస్థాపకుడు కిరణ్ ఆధ్వర్యంలో మియాపూర్ ప్రధాన రహదారిలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. దీన్ని కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేశ్ ఆదివారం ప్రారంభించారు. ట్రస్టు ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజాదారణ పొందాలని కిరణ్‌కు ఆయన సూచించారు.

మైనార్టీలకు అండగా బీఆర్ఎస్



ఎమ్మెల్యే కృష్ణారావుతో కార్పొరేటర్ సతీశ్‌గౌడ్, ముస్లిం నాయకులు

ఫతేనగర్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): మైనార్టీలకు బీఆర్ఎస్ ఎప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఫతేనగర్ డివిజన్ గౌతమీనగర్‌కు చెందిన బీఆర్ఎస్ మైనారిటీ నాయకులు ఆదివారం ఎమ్మెల్యే కృష్ణారావును ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ నెల 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ మహా సభకు మైనార్టీలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన సూచించారు. తామంతా బీఆర్ఎస్ వెంటే ఉంటామని మైనారిటీ నేతలు ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్, సీనియర్ మైనారిటీ నాయకుడు నసీర్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత పాటించాలి

● గాయత్రినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణారావు

అల్లాపూర్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ పరిసరాల శుభ్రత పాటించాలని గాయత్రినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణారావు ప్రజలకు సూచించారు. అల్లాపూర్ డివిజన్‌లోని గాయత్రి నగర్ ఇండోర్ స్టేడియం పరిసరాలను కాంక్రీట్‌తో చదును చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇండోర్ స్టేడియం ప్రహరీ వద్ద చెత్త వేయడంతో దుర్వాసన, దోమలతో స్థానికులు ఇబ్బంది పడేవారని గుర్తు చేశారు. సీసీ కెమెరాలతో అను నిత్యం నిఘా ఉంటుందని, అక్కడ చెత్త వేసేవారిపై జరిమానా విధిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు.



కాంక్రీట్ వేయిస్తున్న కృష్ణారావు

ఎంఎంటీఎస్ సమాచారం

అల్లాపూర్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): బోరబండ ఎంఎంటీఎస్ స్టేషన్ నుంచి లింగంపల్లి, హైదరాబాద్, ఫలక్‌నుమా(వయా సికింద్రాబాద్) వైపు వెళ్లే సమాచారాన్ని రైల్వే అధికారులు ఆదివారం విడుదల చేశారు. రైల్వే అధికారులు తెలిపిన సమాచారం ప్రకారం ++ గుర్తు కలిగినవి సోమవారం నుంచి శుక్రవారం వరకు, && గుర్తు కలిగినవి ఆదివారం నుంచి పునరుద్ధరించినవి అని అర్థం. అనివార్య కారణాలతో ట్రైన్ రద్దవడం, సమయ సూచికలో మార్పుల కోసం స్టేషన్ అధికారులను సంప్రదించగలరు.

లింగంపల్లి వైపు..

ఉదయం: 05:57, 06:12, 06:30++, 07:09&&, 07:22, 08:17, 08:32, 09:02, 09:42, 09:42, 10:17, 10:17, 10:27++, 11:12
మధ్యాహ్నం: 12:01&&
సాయంత్రం: 16:57, 17:42++, 17:43, 17:57, 18:27, 18:51&&, 19:22, 19:15++,
రాత్రి: 20:11, 20:22, 20:42++, 21:02, 21:07, 21:41&&, 21:42++, 22:12, 22:37, 23:06&&, 23:17++, అర్ధరాత్రి 00:17

ఫలక్‌నుమా వైపు..

ఉదయం: 04:16, 06:16, 07:01, 07:41++, 8:46, 09:15, 09:51, 10:41, 11:36&&
సాయంత్రం: 16:31++, 16:56&&, 17:29, 17:46&&, 17:56++, 18:16, 18:56++, 19:36
రాత్రి: 20:11&&, 20:16++, 21:41, 21:51, 22:29, 22:36(సికింద్రాబాద్ వరకు)&&, 23:05++, 23:40

హైదరాబాద్ వైపు..

ఉదయం: 07:20, 08:15, 10:05. **సాయంత్రం:** 16:26++&&, 17:30, 19:10, **రాత్రి:** 20:13, 29:25
మేడ్చల్‌కు..: ఉదయం: 10:26, **సాయంత్రం:** 18:46
ఘట్‌కేసర్‌కు.. (వయా ఫిరోజ్‌గూడ, సుచిత్ర, నేరేడ్‌మెట్, చర్లపల్లి)
సాయంత్రం: 17:36

ప్రజల చూపు.. ఏసీల వైపు

- కూలర్లకు తగ్గిన గిరాకీ
- అమ్మకాల్లేక ఇబ్బందులు పడుతున్న వ్యాపారులు



ఫతేనగర్‌లో అమ్మకానికి సిద్ధంగా ఉన్న కూలర్లు

ఫతేనగర్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): సమ్మర్ వచ్చిందంటే గతంలో కూలర్లకు మంచి డిమాండ్ ఉండేది. జనవరి నుంచే కూలర్ల అమ్మకాలు ఊపందుకుంటాయి. ఈ ఏడాది మాత్రం కూలర్లకు డిమాండ్ తగ్గింది. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరగడంతో వేసవి తాపం నుంచి తప్పించుకునేందుకు జనం ఏసీల వైపు మొగ్గు చూపుతున్నారు. ఫలితంగా ఏసీ దుకాణాలు కిటకిటలాడుతుండగా.. కూలర్ దుకాణాలు వెలవెలబోతున్నాయి.

తగ్గిన అమ్మకాలు..

ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూలర్ల అమ్మకాలు ఎక్కువగా ఉంటాయని ఆశపడిన వ్యాపారుల అంచనాలు తారుమారయ్యాయి. ఎయిర్ కూలర్లు, టేబుల్, సీలింగ్ ఫ్యాన్ల అమ్మకాలకు అడ్డాగా ఉన్న ఫతేనగర్ కస్టమర్లు లేక వెలవెలబోతుంది. 40 ఏళ్లుగా ఫతేనగర్ పైప్‌లైన్ ప్రాంతం కూలర్లు, ఫ్యాన్లు, వైండింగ్ పనులకు ప్రసిద్ధి గాంచింది. ఇక్కడ సుమారు 100కు పైగా దుకాణాలు ఉన్నాయి. కూలర్లలో వినియోగించే గడ్డి, క్లమ్ ఫ్యాన్, పంపు మోటార్, ప్లాస్టిక్, అల్యూమినియం, బాడీ బ్లోవర్ తదితర విడిభాగాలను విక్రయిస్తుంటారు. రోజుకు 5 నుంచి 6 కూలర్లను విక్రయించే వారు. ప్రస్తుతం షాపు నిర్వాహకులకు ఒకటి రెండు కూలర్లు అమ్మడమే గగనంగా మారింది. గిరాకీ లేక అద్దెలు, జీఎస్టీ, కరెంటు బిల్లులు కట్టలేక ఇబ్బంది పడుతున్నామని హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులు వాపోతున్నారు.

ఏసీల వైపు మొగ్గు..

నగర ప్రజలు కూలర్ కంటే ఎక్కువగా ఏసీల కొనుగోలుపై ఆసక్తి చూపుతున్నారు. ఇప్పటికే కూలర్ దుకాణాలు నష్టాల్లో కూరుకుపోగా.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దెబ్బకు కూలర్ విడిభాగాల ధరలు పెరిగాయి. దీంతో కూలర్ దుకాణాల పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారిందని వ్యాపారులు చెబుతున్నారు. కూలర్లు, ఫ్యాన్లు తయారు చేసేందుకు అవసరమైన కాపర్, అల్యూమినియం, ఎలక్ట్రిక్ వస్తువుల రేట్లు అమాంతం పెరగడంతో కూలర్ల రేట్లు పెంచారు. దీంతో కూలర్ కొనడం కంటే ఏసీ కొనుక్కోవడం బెటర్ అనే ఆలోచనకు నగర ప్రజలు వచ్చారు.

ఎలక్ట్రీషియన్లకు ఓకే..

కూలర్ దుకాణాలకు గిరాకీ తగ్గినప్పటికీ ఎలక్ట్రీషియన్లకు మాత్రం గిరాకీ బాగానే ఉంది. వేసవిలో ఎక్కువగా ఫ్యాన్లు, కూలర్లు, బోరు, జెట్ పంపులు పాడవుతుంటాయి. పేద, మధ్య తరగతి ప్రజలు కొత్తవి కొనే పరిస్థితి లేకపోవడంతో వాటినే రిపేర్ చేయించుకుంటున్నారు. ఇతర ప్రాంతాల ప్రజలు సైతం ఫతేనగర్‌కు వచ్చి రిపేర్ చేయించుకుని వెళ్తున్నారు.



ఐరన్ బాడీ అసెంబుల్డ్ కూలర్లను తయారు చేస్తున్న కార్మికులు

30 శాతమే మార్కెట్ నడుస్తోంది



సీజనల్ పరంగా కూలర్ల అమ్మకాలు పెరిగినప్పటికీ జీఎస్టీ కారణంగా కేవలం 30 శాతం మాత్రమే వ్యాపారం సాగుతోంది. సీజనల్ వ్యాపారం కోసం కూలర్లు, ఫ్యాన్లు తెచ్చిపెట్టుకున్నాం. రాబోయే రోజుల్లో వ్యాపారం పెరుగుతుందని భావిస్తున్నాం.

- జీవన్, హోల్‌సేల్ వ్యాపారి, ఫతేనగర్

వ్యాపారం మరింత పెరగాలి



వ్యాపారం మరింత పెరగాల్సిన అవసరం ఉంది. చాలా మంది కూలర్లకు బదులు ఏసీలు కొంటున్నట్టు తెలుస్తోంది. అయినా రోజుకు 2 నుంచి 4 కూలర్లు అమ్ముతున్నాం. ఇంకా వ్యాపారం పెరగాలి.

- వీఎస్ దాస్, కూలర్ల వ్యాపారి



మోటార్లు, ఫ్యాన్లు వైండింగ్ చేస్తున్న ఎలక్ట్రీషియన్లు



బీఆర్ఎస్ రజతోత్సవ సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ రోజాదేవి, మాజీ కార్పొరేటర్ రంగారావు తదితరులు

బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి

● కార్యకర్తలకు కార్పొరేటర్ రోజాదేవి పిలుపు

హైదర్‌నగర్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ 25ఏళ్ల పండుగను విజయవంతం చేయాలని వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ రోజాదేవి పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ నెల 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ సభకు సంబంధించిన పోస్టర్‌ను వివేకానందనగర్‌లోని పార్టీ కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ రంగారావుతో కలిసి ఆదివారం ఆమె ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. దేశంలోనే తెలంగాణను నంబర్ వన్ స్థానంలో నిలిపిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. వరంగల్ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, భద్రయ్య, గిరిబాబు, ఆంజనేయులు, బాబు, సతీశ్, రవీందర్, జైరాజు, యాకూబ్, వెంకన్న, యశ్వంత్, ప్రభాకర్, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.



ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

● కార్పొరేటర్ వెంకటేశ్‌గౌడ్

హైదర్‌నగర్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ ప్రజలకు సూచించారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని సాయినగర్ వెస్ట్‌లో విన్ విజన్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరాన్ని కార్పొరేటర్ సందర్శించి మాట్లాడారు. నిర్లక్ష్యం చేయకుండా ప్రజలందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. వైద్య శిబిరం ఏర్పాటు చేసిన ఆస్పత్రి నిర్వాహకులను వెంకటేశ్ అభినందించారు. కార్యక్రమంలో ప్రభాకర్, శివరాజ్ గౌడ్, రాజేశ్‌చంద్ర, భాస్కరరెడ్డి, పోశెట్టిగౌడ్, షౌకత్‌అలీమున్నా, శ్రీధర్, సంతోశ్, ఉమేశ్, హరిప్రసాద్, ప్రవీణ్, భగవాన్, రాము, కృష్ణ, రమణ పాల్గొన్నారు.

పార్కు స్థలంలో అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలి

గచ్చిబౌలి, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్యనగర్‌లో ఉన్న వివాదాస్పద పార్కు స్థలంలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని జనం కోసం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. బస్తీ ఏర్పడిన సమయంలో ఏపీహెచ్‌బీ సంస్థ ఎకరా 20 గుంటల స్థలాన్ని పార్కు కోసం వదిలిందని.. అందుకు సంబంధించిన పత్రాలు సైతం ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. దీనిపై కోర్టులో వివాదం కొనసాగుతుందని, పార్కు స్థలంలో నిర్మాణాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఉన్నప్పటికీ కిందిస్థాయి సిబ్బంది పట్టించుకోవడంలేదని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కొట్లాది రూపాయల విలువైన భూములను కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నేడు ప్రజావాణి కార్యక్రమం

గచ్చిబౌలి, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని సంబంధిత అధికారులు తెలిపారు. సర్కిల్ పరిధిలోని శేరిలింగంపల్లి, కొండాపూర్, గచ్చిబౌలి డివిజన్లకు చెందిన ప్రజలు తమ సమస్యలను ప్రజావాణిలో తెలియజేసి పరిష్కారం పొందవచ్చన్నారు.

ప్రజావాణిని ప్రజలు వినియోగించుకోవాలి

● ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి

చందానగర్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు ఉపయోగించుకొని లబ్ధి పొందాలని చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ పి.మోహన్‌రెడ్డి సూచించారు. చందానగర్ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారులకు వివరించి పరిష్కారం పొందవచ్చని ఆయన పేర్కొన్నారు.

ఎర్లీ బర్డ్‌ను సద్వినియోగం చేసుకోండి

ఆస్తిపన్ను చెల్లింపుదారులు ఎర్లీ బర్డ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని చందానగర్ సర్కిల్-21 ఉపకమిషనర్ పి.మోహన్‌రెడ్డి సూచించారు. ఈ నెల చివరి నాటికి 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్ను చెల్లించే వారికి 5 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో లేదా మీ-సేవ కేంద్రాల్లో లేదా నేరుగా చందానగర్ సర్కిల్ కార్యాలయంలో పన్ను చెల్లించవచ్చన్నారు.



విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్

ఆలయంలో దేవుళ్ల విగ్రహాల ప్రతిష్ఠాపన

హైదర్‌నగర్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ నిజాంపేట రోడ్డులోని వర్టెక్స్ ప్లేస్‌మెంట్, బృందావన్ ఎస్టేట్స్‌లోని గణపతి దేవాలయంలో వరసిద్ధి వినాయకస్వామి, మహాలింగేశ్వర స్వామి నూతన దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కోనేరు ప్రసాద్, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

నాగదేవత ఆలయ వార్షికోత్సవం

హైదర్‌నగర్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ చైతన్యనగర్‌లో నాగదేవత దేవాలయం 9వ వార్షికోత్సవం సందర్భంగా సీనియర్ నాయకుడు గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌రావుతో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగదేవతకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నరసయ్య, బాలరాజు, నరసింహస్వామి, సత్యనారాయణ, అనిల్‌కుమార్, మల్లేశ్, బాలకృష్ణ, శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ రోజాదేవి, పెద్ద భాస్కర్‌రావు

భవనం సరే.. బుక్స్ ఏవి?

ఎంఐజీ కాలనీలో మూడేళ్ల క్రితం గ్రంథాలయ భవన నిర్మాణం

● అట్టహాసంగా ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ
● ఆ తర్వాత తెరవని అధికారులు
● పుస్తకాలు లేవు.. కనీస సౌకర్యాలు కరువు
● లైబ్రరీని అందుబాటులోకి తీసుకురావాలని స్థానికుల విజ్ఞప్తి




ఎంఐజీ కాలనీలో నిర్మించిన గ్రంథాలయ భవనం

భెల్‌కాలనీ, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): నిరక్షరాస్యత నిర్మూలనకు అనేక చర్యలు తీసుకుంటున్నామని చెబుతూ ఏటా గ్రంథాలయ వారోత్సవాలను అట్టహాసంగా నిర్వహిస్తున్న ప్రభుత్వం అక్షరాస్యులను ప్రోత్సహించేందుకు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రకటనలకే పరిమితమైన ప్రభుత్వ తీరువల్ల నిరక్షరాస్యత తగ్గడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. పేరొందిన అంతర్జాతీయ విద్యాసంస్థలు, విశ్వ విద్యాలయాలు, కార్పొరేట్ కాలేజీలకు కేంద్ర బిందువైన శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలు కాలనీల్లో గ్రంథాలయాలకు ప్రాధాన్యత లభించడం లేదు. నియోజకవర్గంలో పదుల సంఖ్యలో పెద్దపెద్ద కాలనీలు ఉన్నప్పటికీ ఆయా ప్రాంతాల్లో గ్రంథాలయాలను ఏర్పాటు చేయడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారు. నియోజకవర్గం పరిధిలో గల భెల్ ఎంఐజీ కాలనీలో దాదాపు 25 వేల మంది జనాభా నివసిస్తున్నారు. ఏటా ప్రభుత్వానికి అత్యధిక పన్ను చెల్లిస్తున్నప్పటికీ కాలనీలో కనీసం ఒక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయలేకపోతున్నారని స్థానికులు మండిపడుతున్నారు.

భవన నిర్మాణంతోనే సరిపెట్టారు..

గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని కాలనీవాసులు పలుమార్లు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని కోరారు. స్పందించిన ఆయన ఎట్టకేలకు డీఎంఎఫ్‌టీ నిధులతో 2022లో రూ.10లక్షల వ్యయంతో లైబ్రరీ భవనాన్ని నిర్మించి ప్రారంభించారు. అయితే భవనాన్ని ప్రారంభించడం తప్ప దాన్ని వినియోగంలోకి తీసుకురాలేదు. ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు దాన్ని మూసివేసే ఉన్నారు. దీంతో నిధులు వృథా తప్ప ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేకుండా పోయింది. భవనం ఉన్నప్పటికీ గ్రంథాలయ శాఖ కనీస సౌకర్యాలు కల్పించలేదు. దీంతో యువకులు, వయోవృద్ధులు భెల్ టౌన్‌షిప్‌లో బీహెచ్‌ఈఎల్ యాజమాన్యం నిర్వహిస్తున్న గ్రంథాలయానికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాలనీలో గంథాలయాన్ని ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

సౌకర్యాల కల్పనలో అలసత్వం



అధికారుల నిర్లక్ష్యం కారణంగా విజ్ఞానం అందించే పుస్తకాలు అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేట్ బుక్ స్టాల్స్ నుంచి పుస్తకాలు, నవలలను అద్దెకు తెచ్చుకోవాల్సి వస్తోంది. ప్రభుత్వం ప్రతి ఏటా కాలనీవాసుల నుంచి పన్నులు వసూలు చేస్తున్నప్పటికీ దానికి అనుగుణంగా సౌకర్యాలు కల్పించడంలో అలసత్వం వహిస్తున్నారు.

- గిరిబాబు, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు

వసతుల కల్పనలో అధికారులు విఫలం



పన్ను చెల్లించడం ఆలస్యమైతే వడ్డీతో పాటు వసూలు చేస్తున్న ప్రభుత్వం కాలనీవాసులకు మౌలిక సదుపాయాలు కల్పిచడంలో విఫలమవుతోంది. గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడంలో ఆ శాఖ మొండి వైఖరి అవలంబిస్తోంది. ఎంఐజీ కాలనీలో ఎక్కువ మంది భెల్ పరిశ్రమలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన కార్మికులే నివసిస్తున్నారు. వారు లింగంపల్లిలోని గ్రంథాలయం వరకు వెళ్లలేక కాలనీలో చెట్లకిందే కాలక్షేపం చేస్తున్నారు.

- బాలయ్య, కాలనీ మాజీ అధ్యక్షుడు



వివేకానందనగర్‌లో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు



హుడాకాలనీలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు, చిన్నారులు

ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

చందానగర్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడి జన్మదిన వేడుకలను ఆదివారం టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. చందానగర్ హుడాకాలనీలో టీడీపీ రాష్ట్ర మహిళా విభాగం నాయకురాలు కుర్ర ధనలక్ష్మి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. తెలుగుదేశం పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్, రాఘవేందర్ రావు, సాంబశివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వివేకానందనగర్‌లో..

హైదర్‌నగర్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వివేకానందనగర్ వాకర్స్ అసోసియేషన్, సప్తగిరి కాలనీ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి పాతూరి వెంకట్రావు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. హైదర్‌నగర్ హెచ్‌ఎంటీ శాతవాహన నగర్‌లో చంద్రబాబు జన్మదిన వేడుకలను టీడీపీ నాయకులు నిర్వహించారు. కార్యక్రమంలో హేమాద్రినాయుడు పాల్గొన్నారు.



హైదర్‌నగర్ హెచ్‌ఎంటీ శాతవాహన నగర్‌లో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు



కల్వరి టెంపుల్‌కు తరలివచ్చిన క్రైస్తవులు



కల్వరి టెంపుల్‌లో ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు

భక్తిశ్రద్ధలతో ఈస్టర్ ప్రార్థనలు

మియాపూర్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్ పరిధిలో ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మియాపూర్ కల్వరి టెంపుల్, హఫీజ్‌పేట, సాయినగర్‌లో బెరకా చర్చి, మదీనగూడ, బీకే ఎన్‌క్లేవ్, మక్తామహబూబ్‌పేట, ఎంఏనగర్‌తో పాటు ఆయా ప్రాంతాల్లోని చర్చిల్లో క్రైస్తవులు ప్రార్థనలు చేశారు. ముఖ్యంగా మియాపూర్‌లోని కల్వరి టెంపుల్‌కు అర్ధరాత్రి నుంచి భక్తులు భారీగా తరలిరావడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఆర్టీసీ సైతం భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. శనివారం అర్ధరాత్రి నుంచి ఆదివారం రాత్రి వరకు నిర్వహించిన పునరుద్ధానం ప్రార్థనల్లో నగరంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలిరావడంతో చర్చి నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఏసుక్రీస్తు సమాధి నుంచి లేవడం, పరలోకానికి ఏవిధంగా వెళ్లాడో చూపిస్తూ నిర్వహించిన ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం బ్రదర్ డాక్టర్ పి.సతీష్ కుమార్ ఈస్టర్ విశిష్టతను వివరించారు.



ఏసుక్రీస్తు సమాధి నుంచి బయటకు వచ్చిన నాటిక ప్రదర్శనలోని ఓ సన్నివేశం

భెల్‌కాలనీ పరిధిలో..

భెల్‌కాలనీ, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): ఈస్టర్ పర్వదినం సందర్భంగా ఆదివారం బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని యునైటెడ్ చర్చి, ఎంఐజీ కాలనీలోని ఆల్ఫాంజా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శుక్రవారం గుడ్ ఫ్రైడే ఆరాధన కార్యక్రమాలతో ప్రారంభమైన ప్రత్యేక ప్రార్థనలు ఆదివారం ఈస్టర్ వేడుకలతో ముగిశాయి. క్రైస్తవులు పెద్ద ఎత్తున చర్చిలకు తరలివచ్చి ప్రార్థనలు చేశారు. ఉదయం 5 గంటల నుంచి కాలనీలో ప్రధాన రహదారిపై ప్రార్థనలు చేశారు.



నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

ఎల్‌డీ ప్రసాద్ మృతదేహానికి సీపీఎం నేతల నివాళి

హైదర్‌నగర్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ హెచ్‌ఎంటీహిల్స్‌లో శనివారం సాయంత్రం అనారోగ్యంతో మరణించిన పెన్షనర్ల సంఘం నాయకుడు ఎల్‌డీ ప్రసాద్ మృతదేహానికి సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు ఎస్.వీరయ్య పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. అనంతరం కూకట్‌పల్లి మండల కమిటీ సభ్యుడు, హైదర్‌నగర్ శాఖ కార్యదర్శి శివప్రసాద్ అధ్యక్షతన సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీకి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సీపీఎం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి సత్యం, ఉద్యమ నాయకుడు జనార్దన్‌రెడ్డి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకుడు ఆర్.వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



క్యాన్సర్ అవేర్‌నెస్ కార్యక్రమంలో పాల్గొన్న మైహోం రామేశ్వర్‌రావు, ప్రీతిరెడ్డి

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

రాయదుర్గం, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): మాదాపూర్ టి-వర్క్ వద్ద నోటి క్యాన్సర్‌పై అవగాహన కోసం గ్లోబల్ ఓరల్ క్యాన్సర్ అవేర్‌నెస్ రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మైహోం అధినేత రామేశ్వర్‌రావు, ప్రీతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామేశ్వర్‌రావు మాట్లాడుతూ.. డ్రగ్స్, ఆల్కాహాల్, పొగాకు తదితర చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం రన్‌లో పాల్గొన్న వారికి బహుమతులు అందజేశారు.



అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, రవికుమార్‌యాదవ్

అంబేడ్కర్ ఆశయాల సాధనకు బీజేపీ కృషి

● ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి
● హైదర్‌నగర్‌లో అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు

హైదర్‌నగర్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): భారతరత్న బీఆర్ అంబేడ్కర్ ఆశ యాల సాధనకు కృషిచేసే ఏకైక పార్టీ బీజేపీ అని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి అన్నారు. హైదర్‌నగర్ డివిజన్ ఆదిత్యనగర్ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ విశ్వేశ్వరరెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి ఎంపీ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అంబేడ్కర్ అని కొనియాడారు. అంబేడ్కర్‌ను కాంగ్రెస్ పార్టీ అవమానిస్తోందని, అంబేడ్కర్ దేశానికి అందించిన సేవలను నేటి తరానికి తెలియజేసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జయశ్రీ, అర్బన్ జిల్లా అధ్యక్షుడు వానిపల్లి శ్రీనివాసరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



రన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్

మియాపూర్‌లో 2కే, 5కే, 10కే రన్

మియాపూర్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): అవంతిక కన్‌స్ట్రక్షన్స్, ఇగ్నైట్ కళాశాల సంయుక్తంగా తెలంగాణ రన్నర్స్ ఆధ్వర్యంలో ఆదివారం మియాపూర్‌లో 2కే, 5కే, 10కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్ హాజరై జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. ఆరోగ్యకరమైన జీవితం కోసం ప్రతి ఒక్కరికీ శారీరక శ్రమ అవసరం అని, ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో చైతన్యం నింపుతాయన్నారు. ఈ రన్‌లో చిన్నారులు, యువత, వృద్ధులు పెద్దసంఖ్యలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం విజేతలుగా నిలిచిన వారికి మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో అవంతిక కన్‌స్ట్రక్షన్ అధినేత శ్రీనివాస్‌రెడ్డి, ఇగ్నైట్ కళాశాల చైర్మన్ రమేష్ పాల్గొన్నారు.

ఆలయాల్లో భానుసప్తమి పూజలు

భెల్‌కాలనీ, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): భానుసప్తమి పర్వదినం సందర్భంగా ఆదివారం పలు ఆలయాల్లో నిత్యపూజలతో పాటు విశేష అభిషేకాలు నిర్వహించారు. బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని వెంకటేశ్వరస్వామి దేవాలయం, లక్ష్మీనరసింహస్వామి ఆలయం, ఎంఐజీకాలనీలోని రామాలయంలో ఉదయం విశేష అభిషేకాలు, అర్చనలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివార్లను దర్శించుకున్నారు. సాయంత్రం సామూహిక విష్ణు సహస్రనామార్చన పారాయణం, అర్చనలు జరిగాయి.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

చందానగర్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): చందానగర్ అపర్ణ హిల్ పార్క్‌లో ఇలైట్ గ్రూప్ ఆఫ్ అపర్ణ హిల్ పార్క్ అవెన్యూస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. సుమారు 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో వంపత్తి లక్ష్మీనారాయణ వర్మ తదితరులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు



దేవభూమినగర్ వాసులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

కాంగ్రెస్ పాలనతోనే అభివృద్ధి

● మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

గాజులరామారం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పాలనతోనే ప్రజా సమస్యలు, అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. గాజులరామారం డివిజన్‌లోని దేవభూమినగర్ కాలనీలో రూ. 36 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనుల గురించి కాలనీవాసులతో కలిసి ఆయన రోడ్లను పరిశీలించారు. కాలనీవాసుల భవన నిర్మాణం కోసం ఏడేళ్ల క్రితమే తాను స్థలాన్ని ఇచ్చానన్నారు. ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక స్థానిక ఎమ్మెల్యే విమర్శలు చేస్తున్నారని, అలాంటి వారికి ప్రజలే తగిన బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, భిక్షపతిగౌడ్, సంపత్, రాజేష్, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

'ప్రజావాణి'ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

● గాజులరామారం సర్కిల్ డీసీ మల్లారెడ్డి



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ప్రజల నుంచి నేరుగా సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే ప్రజావాణి కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ (డీసీ) మల్లారెడ్డి తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 11 గంటల ప్రతి విభాగానికి చెందిన అధికారులు సర్కిల్ కార్యాలయంలో అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు తెలుసుకుని సత్వరమే పరిష్కరిస్తారన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీసీ సూచించారు.



కొలన్ శ్రీనివాస్‌రెడ్డిని కలిసిన ప్రశాంత్‌నగర్ కాలనీవాసులు

సమస్యల పరిష్కారానికి కృషి

నిజాంపేట్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట్ కార్పొరేషన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కార్పొరేషన్‌లోని 26వ డివిజన్ ప్రశాంత్‌నగర్ కాలనీవాసులు నిజాంపేట్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రీనివాస్‌రెడ్డిని, ఎన్ఎంసీ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్‌రెడ్డిని కలిసి కాలనీలో నెలకొన్న సమస్యలను వివరించారు. అనంతరం వారు సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, నారాయణ, మహేష్, శివశంకర్ పాల్గొన్నారు.



ఎన్టీఆర్ నగర్‌లో పర్యటిస్తున్న సొంటిరెడ్డి పున్నారెడ్డి , కాంగ్రెస్ నాయకులు

ఎన్టీఆర్ నగర్‌లో 'జైభీమ్- జైబాపూ- జైసంవిధాన్'

గాజులరామారం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : రాజ్యాంగాన్ని పరిరక్షించడం మన అందరి బాధ్యత అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. గాజులరామారం డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లో 'జైభీమ్ జైబాపూ జైసంవిధాన్' కార్యక్రమాన్ని కాలనీ అధ్యక్షుడు లయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పున్నారెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, మహాత్మాగాంధీలు దేశానికి చేసిన సేవలు ఎనలేనివన్నారు. ఈ కార్యక్రమంలో లాల్‌మహ్మద్, సంజీవరెడ్డి, రెహానాబేగం, మోహీన్, గఫర్, అజార్‌ఖాజా, దండే రాజు, శ్రీనివాస్‌గౌడ్, అన్వర్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

చెరువులో పడి వృద్ధురాలి మృతి

గాజులరామారం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : మతి స్థిమితం లేని వృద్ధురాలు ప్రమాదవశాత్తూ చెరువులో పడి మృతి చెందిన ఘటన సూరారం పోలీస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గాజులరామారం డివిజన్ దేవేందర్‌నగర్, బతుకమ్మ బండలో ఆగుమునిపాలి సత్తెమ్మ(81) కూతురుతో కలిసి నివాసముంటోంది. కాగా, శనివారం ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయిన సత్తెమ్మ తిరిగి లేదు. దీంతో కుటుంబ సభ్యులు చుట్టు పక్కల గాలించినా ఆమె ఆచూకీ తెలియరాలేదు. ఆదివారం 11.30 గంటల ప్రాంతంలో బతుకమ్మ బండ సమీపంలో ఉన్న చింతల చెరువులో వృద్ధురాలి మృతదేహం తేలియాడుతుండగా స్థా నికులు గమనించారు. వారి ద్వారా ఈ సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా సత్తెమ్మ మృతదేహం చెరువు నీటిలో కనిపించింది. దీంతో సూరారం పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని చెరువు నుంచి బయటకు తీసి, పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కుమార్తె సునీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సూరారంలో యువతి అదృశ్యం



సమత

గాజులరామారం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రులు నిద్రలో నుంచి లేచి చూచేసరికి కుమార్తె ఇంట్లో కనిపించకుండాపోయింది. సూరారం పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ... సూరారంలోని రాజీవ్‌గృహకల్పలోని నివాసముంటున్న రాజ్‌కుమార్, సూర్యకళ దంపతులు, వారి కుమార్తె సమత (20) ఈ నెల 20న రాత్రి భోజనం చేసి నిద్రపోయారు. ఆదివారం తెల్లవారుజామును తల్లిదండ్రులు లేచి చూసే సరికి కుమార్తె కనిపించలేదు. దీంతో వారు తెలిసిన వారితో పాటు బంధు, మిత్రులను సమత గురించి వాకబు చేసినా ఫలితం దక్కలేదు. దీంతో ఆదివారం తల్లి సూర్యకళ సూరారం పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పేట్‌బషీరాబాద్ పోలీసు స్టేషన్ సమీపంలోని ఖాళీ స్థలంలో వానకు, ఎండకు పాడైన లారీలు



పోలీసులకు చిక్కి..
తుప్పు పట్టి..

- సీజ్ చేసిన వాహనాలు పోలీసు స్టేషన్‌కు తరలింపు
- స్టేషన్ వద్ద ఆరుబయట పార్కింగ్
- ఎండకు ఎండి, వానకు తడిసి తుక్కులా మారుతున్న వైనం

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ఏదైనా సందర్భంలో పోలీసులు మీ వాహనాన్ని సీజ్ చేస్తే ఇక దానిపై ఆశలు వదులుకోవల్సిందే. రోడ్డు ప్రమాదం.. నిషేధిత వస్తువుల రవాణా, చోరీ.. ఇలా ఏదైనా కేసులో పోలీసులు కారు, బైక్ వంటి వాహనాలను సీజ్ చేసి స్టేషన్‌కు తరలించారంటే.. ఇక ఆ వాహనాలు స్టేషన్ ఆవరణలో ఎండకు ఎండి, వానకు తడిచి తుప్పు పట్టి తుక్కుగా మారిపోవాల్సిందే.

ప్రమాదాలకు గురైతే...

పేట్‌బషీరాబాద్ పరిధిలోని హైవేపై ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుంటాయి. బొల్లారం, దూలపల్లి, మేడ్చల్ తదితర మార్గాల్లో ద్విచక్ర వాహనాలు మొదలు కొని, కార్లు, లారీలు, ఆటోలు, ట్యాంకర్లు ప్రమాదాలకు గురవుతుంటాయి. చిన్నపాటి ప్రమాదమైతే స్టేషన్ వరకు వెళ్లకుండానే రాజమార్గంలో సర్దుబాటు చేసుకుంటున్నారు. భారీ ప్రమాదం, మరణాలు సంభవిస్తే మాత్రం పోలీసు కేసులు నమోదవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో వాహనాలు స్టేషన్‌కు తరలిస్తారు. కొన్ని కేసుల్లో వాహన యజమానులకు కోర్టు జరిమానా విధిస్తే వెంటనే జరిమానా చెల్లించి వాహనాలను తీసుకుని వెళ్తుంటారు. మరికొన్ని కేసులు ఏళ్ల తరబడి పరిష్కారం కాక పోవడంతో సీజ్ చేసిన వాహనాలు స్టేషన్ వద్ద ఆరుబయట దుమ్ము, ధూళితో నిండిపోయి ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ తుప్పు పట్టిపోతున్నాయి. ఇలాంటి సందర్భాల్లో కోర్టు విధించిన జరిమానా చెల్లించి వాహనాన్ని తీసుకెళ్లడం కంటే స్టేషన్ వద్దే వదిలేయడం మేలన్న ఆలోచనతో కొందరు వదిలేస్తున్నారు.



పోలీసు స్టేషన్ వద్ద సీజ్ చేసిన వాహనాలు

నిషేధిత వస్తువులు రవాణా చేస్తూ..

నిషేధిత గంజాయి, డ్రగ్స్‌తో పాటు అక్రమంగా మద్యం రవాణా లేదా.. సరైన ధృవపత్రాలు లేని వాహనాలను పోలీసుల తనిఖీలు చేస్తున్నప్పుడు కొందరు అక్కడే వదిలి పారిపోతున్నారు. పోలీసులు స్వాధీనం చేసుకొని ఈ వాహనాలను పోలీసు స్టేషన్‌కు తరలిస్తున్నారు. ఇలాంటి వాహనాలు కూడా స్టేషన్ వద్ద తుప్పు పట్టిపోతున్నాయి.

వేలం వేయడంలో నిర్లక్ష్యం..

నిబంధనల ప్రకారం పోలీసులు ఏదైనా వాహనాన్ని సీజ్ చేస్తే ఆ సమాచారాన్ని రెవెన్యూ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలి. బహిరంగ ప్రకటన విడుదల చేసి, ఆరు నెలలు అనంతరం వేలం వేస్తారు. అయితే ఇలా ఎక్కడా జరగడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాగా ప్రమాదం జరిగిన వాహనాన్ని తిరిగి వాడేందుకు కూడా చాలామంది యజమానులు ఇష్ట పడటం లేదు. ఫలితంగా స్టేషన్‌లో వాహనాలు పేరుకుపోతున్నాయి.

మూడుసార్లు నోటీసులు ఇస్తాం

వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాల యజమానులకు నోటీసులు అందజేస్తాం. మూడు నోటీసులు పంపినా స్పందించకుంటే సదరు వాహనాలను మొయినాబాద్‌కు పంపి స్తాం. అక్కడ కొంత సమయం ఉంచి మళ్లీ నోటీసు పంపిస్తాం. అప్పటికీ స్పందించకుంటే ఆయా వాహనాలను స్క్రాప్ కింద విక్రయిస్తాం. ఇప్పటికే కొన్ని వాహ నాలను మొయినాబాద్‌కు పంపించాం.

- సీఐ విజయ్‌వర్ధన్



ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ఇష్టానుసారంగా వెళ్తున్న ఇసుక లారీ

నిబంధనలు పాటించని లారీ డ్రైవర్లు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం చౌరస్తా సమీపంలోని హెచ్ఎంటీ ఖాళీ స్థలంలో జరుగుతున్న ఇసుక, కంకర, ఇటుక విక్రయాల వద్ద లారీల రాకపోకలు ప్రయాణికులను భయాందోళనకు గురి చేస్తున్నాయి. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు అంబేడ్కర్ విగ్రహం వెనుక గల ఇసుక కుప్పల వద్ద ఇసుకను లోడింగ్ చేసుకుంటున్న లారీలు, టిప్పర్ల నిర్వాహకులు రోడ్డు దాటేందుకు నిబంధనలు పాటించడం లేదు. రెడ్ సిగ్నల్ పడినప్పటికీ నిత్యం డ్రైవర్లు ఇష్టానుసారంగా రోడ్లను దాటడం వల్ల అటుగా వెళ్లే ప్రయాణికులు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని జంకుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు లారీల డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

'సాంకేతికత ఫలాలను ప్రజలకు అందుబాటులోకి తేవాలి'



కార్యక్రమంలో మాట్లాడుతున్న రాజు వంగపండు

నిజాం పేట్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : ప్రగతినగర్‌లోని వీఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో ఎక్పీకో 7.0 పేరిట అంత్రప్రెనార్‌షిప్ ఫెస్ట్ రెండు రోజులు జరిగింది. విజ్ఞానజ్యోతి సంస్థ అధ్యక్షుడు దగ్గుపాటి సురేష్, జర్మన్ వర్సిటీ ఫర్ అడ్వాన్స్ స్టడీస్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రాజు వంగపండు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో రాజు వంగపండు మాట్లాడుతూ, ఇంజనీరింగ్ విద్యార్థులకు తమ సంస్థ ద్వారా జర్మనీ పరిశ్రమలు, విశ్వవిద్యాలయాల్లో లఘు శిక్షణ, అభినివేశ కార్యక్రమాలు వంటి వాటిలో స్వయంగా పాల్గొని, అనుభవ పూర్వకమైన విద్య నేరుగా విద్యార్థులకు లభించే అవకాశం ఉందన్నారు. ప్రపంచంలోని అత్యాధునిక సాంకేతిక గురించి విద్యార్థులు ఎంత నేర్చుకున్నా తక్కువే అన్నారు. అనంతరం కళాశాల ప్రధాన కార్యదర్శి కోడె దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, సమాజం అభివృద్ధి చెందాలంటే సాంకేతిక విద్య మాత్రమే సరిపోదని, సాంకేతికత ఫలాలు, పరిశోధన నుంచి వచ్చిన పరిష్కారాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల సంచాలకుడు ఆచార్య చెన్న కేశవరావు, భరత్‌భూషన్‌సింగ్, విద్యార్థులు పాల్గొన్నారు.



గాజులరామారం గ్రామ చౌరస్తా...



చౌరస్తాలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు

తీరనున్న ట్రాఫిక్ కష్టాలు

- రోడ్ల విస్తరణ పనులు 80 శాతం పూర్తి
- గాజులరామారం చౌరస్తాలో త్వరలోనే సిగ్నల్స్ ఏర్పాటు

గాజులరామారం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం ప్రజలకు త్వరలోనే ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. విపరీతమైన ట్రాఫిక్ కారణంగా గాజులరామారం చౌరస్తాలో వాహనాలు రోడ్డుపైనే చాలా సమయం నిలిచిపోయే పరిస్థితి ఉంది. ఉదయం, సాయంత్రం వేళల్లో ఈ సమస్య మరింత జఠిలంగా ఉంటోంది. స్థానికుల విజ్ఞప్తులకు స్పందించిన మున్సిపల్ అధికారులు గాజులరామారం చౌరస్తాలో రోడ్డు విస్తరణ పనులకు రెండు నెలల క్రితమే శ్రీకారం చుట్టారు. ఇప్పటి వరకు 80 శాతం పనులు పూర్తయ్యాయి. మిగతా 20 శాతం పూర్తయితే వాహనాల రద్దీకి తగ్గట్టుగా రోడ్లు వెడల్పుగా ఉండటంతో ట్రాఫిక్ సాఫీగా వెళ్లేందుకు వీలవుతుంది. గతంలో గాజులరామారం గ్రామ ప్రజలే కాకుండా చుట్టు పక్కల ఉన్న బస్తీలు, కాలనీల ప్రజలు ట్రాఫిక్ సమస్యలపై పలుమార్లు ప్రజావాణిలో ఉన్నతాధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. వీటికి స్పందించిన అధికారులు లక్షల రూపాయలు ఖర్చు చేసి, రోడ్ల విస్తరణ పనులను చేస్తుండటంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విగ్రహాలను పక్కకు జరిపి..

జీడిమెట్ల ట్రాఫిక్ అధికారులు త్వరలోనే ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. రోడ్డుపై ఉన్న ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు రోడ్డుకు ఇరువైపులా దిమ్మలను ఏర్పాటు చేసి సంవత్సరాలు గడిచాయి. చౌరస్తా చిన్నది కావడం , వాహనదారుల రాకపోకలకు సరిపోవకపోవడంతో రోడ్డు మధ్యలో ఉన్న విగ్రహాలను పక్కకు జరిపి రోడ్డును విస్తరిస్తున్నారు. అలాగే, గాజులరామారం నుంచి రామ్‌కీ అపార్టుమెంట్‌కు వెళ్లే రోడ్డు , చిత్తారమ్మ దేవి ఆలయానికి వెళ్లే రోడ్డు, చౌరస్తా నుంచి దేవేందర్ నగర్‌కు వెళ్లే రోడ్డును విస్తరిస్తున్నారు. ఈ పనులు పూర్తయితే పూర్తి స్థాయిలో వాహనాల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని స్థానికులు అంటున్నారు.

సిగ్నల్స్ ఏర్పాటు చేస్తాం



వాహనదారుల ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు గాజులరామారం చౌరస్తాలో త్వరలోనే సిగ్నల్స్ ఏర్పాటు చేస్తాం. గతంలో రోడ్లు సన్నగా ఉండటం వల్ల వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందులు కలిగేవి. రోడ్ల విస్తరణ పూర్తి కాగానే సిగ్నల్ పనులు ప్రారంభిస్తాం

- జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్

'ఎర్లీబర్డ్'కు విశేష స్పందన

- జంట సర్కిళ్లలో 19వ తేదీ వరకు రూ.14.42 కోట్లు చెల్లించిన ప్రజలు
- ఈనెల 30 వరకు 5 శాతం రాయితీలో ఆస్తి పన్ను చెల్లించేందుకు చాన్స్



కుత్బుల్లాపూర్ సిటిజన్ సర్వీస్ సెంటర్‌లో పన్నులు చెల్లించేందుకు క్యూలో నిల్చున్న ప్రజలు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నివాసాలు, పరిశ్రమలు, వ్యాపార సముదాయాలకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నులను ముందస్తుగా చెల్లిస్తే ' ఎర్లీబర్డ్' పథకం ద్వారా 5 శాతం రాయితీ కల్పిస్తున్న విషయం తెలిసిందే. గత ఆర్థిక సంవత్సరం పన్నుల చెల్లింపు ప్రక్రియ మార్చి 31వ తేదీతో ముగియగా, ఏప్రిల్ 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ముందస్తుగా చెల్లించాల్సి ఉంది. ఈనేపథ్యంలో కుత్బుల్లాపూర్ ఉప కమిషనర్లు నర్సింహ, గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ మల్లారెడ్డిల ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది ఉన్నతాధికారులు ఇచ్చిన టార్గెట్‌ను పూర్తి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నారు.

కుత్బుల్లాపూర్ సర్కిల్‌లో...

కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో రంగారెడ్డినగర్, సుభాష్‌నగర్, జీడిమెట్ల, కుత్బుల్లాపూర్ నాలుగు డివిజన్లు ఉండగా, 50 వేల వరకు నివాసాలున్నాయి. ఎర్లీబర్డ్‌లో ఈ సర్కిల్ పరిధిలో గతేడాది రూ.20 కోట్లు వసూలు చేయగా, ఈయేడాది రూ.24 కోట్ల టార్గెట్‌ను పెట్టారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి 19వ తేదీ మధ్యాహ్నం వరకు 12932 మంది రూ.8.82 కోట్లను చెల్లించినట్లు డీసీ నర్సింహ తెలిపారు.

గాజులరామారం సర్కిల్‌లో..

గాజులరామారం సర్కిల్ పరిధిలో 53 వేల వరకు నివాసాలు, పరిశ్రమలు, వ్యాపార సముదాయాలు ఉండగా, ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.16.30 కోట్లను ముందుగా వసూలు చేయాలని ఉన్నతాధికారులు టార్గెట్ పెట్టడంతో ఉప కమిషనర్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో అధికారులు సిబ్బంది పనిలో నిమగ్నమయ్యారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి 19వ తేదీ మధ్యాహ్నం వరకు 9147 మంది రూ.5.60 కోట్లను ఎర్లీబర్డ్ స్కీంలో పన్నులు చెల్లించినట్లు డీఈ మల్లారెడ్డి తెలిపారు. గతేడాది రూ. 13.55 కోట్లను వసూలు చేయగా, ఈయేడాది టార్గెట్‌ను పూర్తి చేసేందుకు ప్రయత్నిన్నామని డీసీ తెలిపారు.

సద్వినియోగం చేసుకోండి



ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా ఎర్లీబర్డ్ స్కీంను ప్రజలు సద్వినియోగం చేసుకొని 5 శాతం పన్ను రాయితీని పొందాలని కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ నర్సింహ కోరారు. ప్రజలపై పన్ను భారాన్ని తగ్గించేం దుకు ప్రతిసంవత్సరం ఏప్రిల్ 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఎర్లీబర్డ్ స్కీంను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఈ స్కీం ద్వారా పన్నులు చెల్లించి నగరాభివృద్ధిలో భాగస్వాములు కావాలని డీసీ కోరారు.

- కుత్బుల్లాపూర్ సర్కిల్ డీసీ నర్సింహ



రేణుకా ఎల్లమ్మ ఆలయం సమీపంలో ఓ హోటల్ వద్ద అక్రమ పార్కింగ్‌లతో ట్రాఫిక్ జామ్ అయిన దృశ్యం

రోడ్డుపై పార్కింగ్‌లతో ట్రా'ఫికర్'

● అంబులెన్స్‌లకు కూడా దారిలేక అవస్థలు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని చింతల్ ప్రధాన రహదారి హ్యాపీ చిల్డ్రన్స్ ఆస్పత్రి నుంచి కాకతీయనగర్, సుదర్శన్‌రెడ్డినగర్, శ్రీనివాస్‌నగర్, ప్రసూననగర్ తదితర కాలనీల్లో నిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రధాన రోడ్డు కావడంతో సెట్ బ్యాక్ లేకుండా వ్యాపార సముదాయాలను నిర్మించడం వల్లే ఈ సమస్య తలెత్తుతోందని వాహనదారులు ఆరోపిస్తున్నారు. హోటళ్లు, క్లాత్ స్టోర్, బంగారం ఇతర వ్యాపార సముదాయాలకు వచ్చే వారంతా రోడ్లపైనే వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. దీంతో రోడ్డు ఇరుకుగా మారి ఆ మార్గంలో వెళ్లే వాహనదారులు ట్రాఫిక్ సమస్యను ఎదుర్కొంటున్నారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 5 నుంచి రాత్రి 10 గంటల వరకు ఈ రోడ్డు మీదుగా వెళ్లే వారి పరిస్థితి మరీ దారుణంగా ఉంటోంది. ఆ సమయంలో ప్రమాదాలకు గురైన వారిని, ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని అంబులెన్స్‌లో ఆసుపత్రులకు తీసుకెళ్లేందుకు కూడా వీలుపడటం లేదని పలువురు వాపోతున్నారు. పోలీసులు రోడ్డుపై పార్కింగ్‌లను నియంత్రించడంతో పాటు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం..

గతంలో చింతల్ నుంచి కాకతీయనగర్, శ్రీనివాస్‌నగర్ వెళ్లే రోడ్డులో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాం. ఇకనుంచి నిత్యం నిఘా పెట్టి వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండా చూస్తాం. రోడ్లపై వాహనాలను పార్కింగ్ చేసిన వారితో పాటు వ్యాపార సముదాయాల నిర్వాహకులపైనా ఉన్నతాధికారుల సూచన మేరకు చర్యలు తీసుకుంటాం. - శ్రీనివాస్, జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ